పవన్‌కళ్యాణ్‌కు బండారు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కొత్తపేట : ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌కు కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యలు పరిష్కరించి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని పవన్ కల్యాణ్ సత్యానందరావు భరోసా ఇచ్చారు.

24న ఎమ్మెల్యే గిడ్డి విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరం ఎమ్మెల్యే విజేత గిడ్డి సత్యనారాయణ విజయోత్సవ ర్యాలీని ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు పి గన్నవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు తెలియజేశారు. ఈ మేరకు ఆయన పి గన్నవరంలోని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి పి గన్నవరం మండలంలోని గంటి పెద పూడి గ్రామం నుండి ఎమ్మెల్యే సత్యనారాయణ విజయోత్సవ ర్యాలీ సాగుతుందని తెలియజేశారు. గంటి పెదపూడి నుండి పి గన్నవరం మూడు రోడ్ల కూడలి వరకు ఈ ర్యాలీ మూడు రోడ్ల కూడలి వరకు ఈ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. అనంతరం పి గన్నవరం నుండి అమలాపురం వెళ్లే రహదారిలో హెూండా షోరూం ప్రక్కన ఉన్న లే అవుట్ వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అభినందన సభ జరుగుతుందన్నారు. ఈ అభినందన సభను, విజయోత్సవ ర్యాలీని నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చీకరుమిల్లి వెంకటేశ్వరరావు, నాయకులు మొల్లేటి శ్రీనివాస్, జెఎస్ఆర్, సాదనాల వెంకట సత్యనారాయణ, అడబాల తాతకాపు, చిట్టూరి శ్రీనివాస్, దొమ్మేటి సాయి కృష్ణ, నేదునూరి వీర్రాజు, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, రామకృష్ణ, సంసాని పెద్దిరాజు, యర్రంశెట్టి సాయిబాబు, అరిగెల బలరాంమూర్తి, పబ్బినీడి రాంబాబు, పి దొరబాబు, చిన్నం బాల విజయరావు, పసలపూడి రామకృష్ణ, గుడాల రాముడు, యల్లమిల్లి కృష్ణవేణి చిట్టిబాబు, సలాది బుచ్చిరాజు, మైపాల తాతాజీ, ఆదిమూలం సూర్యనారాయణ, పప్పుల సాయిబాబు, పల్లి మోషే, చుట్టగుళ్ళ కిషోర్, ముచ్చర్ల సాయి సత్యనారాయణ, మల్లాడి గోపి, తాటికాయల వెంకటేష్, బర్ల సతీష్, గుబ్బల పండు, తుందూరి బుజ్జి, యర్రప్రగడ గోపి, తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక శెట్టిబలిజిపేటలోని మెయిన్ డ్రైనేజీలు పూడిక తీత పనులను టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయిన తర్వాత మానాయకుడు జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయకుండానే అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక్కరోజైనా ప్రజా సమస్యల పరిష్కరించలేదని అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, బచ్చుల సుధీర్, పిలా మహేష్, కురుమల్ల నాగేశ్వరరావు, నేదూరి గణేష్, తోలు గంటి ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్లకు సన్మానం

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నియోజవర్గంలో కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే బండారు సత్యానందరావును అఖండ మెజార్టీతో గెలిపించడానికి మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలో సహకరించిన కూటమి బూత్ కన్వీనర్లను గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈదల సత్తిబాబు, ఒంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు అభినందించారు. ఈ మేరకు గురువారం పార్టీ కార్యాలయం వద్ద బూత్ కన్వీనర్లకు దృశ్యాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో బూత్ కన్వీనర్లు చేసిన కృషిని వారు ప్రశంసించారు.

జాస్తి వసంత్‌ను సన్మానించిన శెట్టి బలిజ సంఘం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మురారి గ్రామంలో ఎన్డిఏ కూటమి గెలుపుకోసం కృషి చేసిన మురారి తెలుగుదేశం యువ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ కుమార్‌ను మురారి గ్రామ శెట్టి బలిజ సంఘ సభ్యులు వారి నివాసంలో కలిసి వసంత్‌ను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ, జగ్గంపేట చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జ్యోతుల నెహ్రూకు 52 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుంకవిల్లి రాజు, అబ్బన్న, ఆనంద్‌బాబు, మురారి గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ వ్యవస్థలో వీఆర్వోల బాధ్యత కీలకం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రెవెన్యూ వ్యవస్థలో వీఆర్వోల పాత్ర కీలకమైనదని ఏలేశ్వరం తహశీల్దార్ వై రంగారావు అన్నారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో పదవీ విరమణ చేసిన వీఆర్వోలు వై రంగారావు, బంటుపల్లి అప్పారావులను తహశీల్దార్ సిబ్బందితో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రంగారావు మాట్లాడుతూ నూతన వీఆర్వోలు పదవీ విరమణ చేసిన వారి సలహాలతో విధి నిర్వహణలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గంధం రవి, ఆర్ఐ జి శ్రీనివాస్, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు అవసరాల కిషోర్, వీఆర్వోలు, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు

విశాలాంధ్ర - కొత్తపేట : రెవెన్యూ డే సందర్భంగా కొత్తపేటలో ఆర్డిఓ ఆఫీస్‌లోని రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ముగ్గురు ఉత్తమ ఉద్యోగులు అవార్డులు అందుకున్నారు. ఆర్డిఓ ఆఫీస్‌లో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఎన్ఎస్ఆర్ఎస్ పూర్ణ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ బి అజ్జమ్మ, పలివెల గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకుడిగా పనిచేస్తున్న పి దుర్గాప్రసాద్ (బాలు) ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర - కొవ్వూరు : జాతీయ రెవెన్యూ దినోత్సవాన్ని కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు రెవెన్యూ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పరిపాలన రెవెన్యూ అధికారులు కీలకపాత్ర వహిస్తున్నారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అసితోష్ శ్రీవాత్సవ, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీ వర్కర్స్‌కు భరోసా కల్పించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఉదయం కాకినాడలో స్థానిక సంజీవ నగర్‌లో ఉన్న సివిల్ సప్లై మెయిన్ గోడౌన్ వద్ద కాకినాడ జిల్లాలో ఏడు ఎంఎల్ఎస్ పాయింట్స్ వద్ద పని చేస్తున్న హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన గురువారం చేపట్టారు. దీనికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తలాటం వీర వెంకటరావు (వీర బాబు), ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. వీరబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలి వర్కర్ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు దఫదఫాలుగా అనేక వినతిపత్రాలు అందజేసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మెల్యేస్ పాయింట్లు వద్ద ఉన్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు కోర్టుకు వెళ్లారని, కాకినాడ జిల్లాలో అధికారులు మమ్మల్ని నమ్మించి మోసగించి నెట్టేట ముంచారని, వారిని నమ్మి మేము మోసపోయామని వీరబాబు అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఉన్న ఏడు ఎంఎల్ఎస్ (మండల లెవెల్ స్టాక్) పాయింట్స్ కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, తుని, దివిలి, జగ్గంపేట, వేలంగి ప్రాంతాల్లో స్టాక్ పాయింట్స్ ఉన్నాయని, అందులో గొల్లప్రోలు, దివిలి, స్టాక్ పాయింట్స్‌ను పిఠాపురం కాకినాడ కొన్ని ప్రాంతాల్లో కలుపుతున్నారని దీనితో గొల్లప్రోలు దివిలి ప్రాంతంలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఉపాధి కోల్పోకుండా స్టాక్ పాయింట్స్‌ని యధావిధిగా కొనసాగించాలని సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన ప్రారంభమైందని, ఇది ఆరంభం మాత్రమేనని ముగింపు కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వ ఆదేశాలకు పూర్తిగా స్వస్తి పలికి ఎమ్మెల్యేస్ పాయింట్స్‌ను యధావిధిగా కొనసాగించాలని, ప్రభుత్వం మారిన తర్వాత మార్పు జరగాలని, సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ ముఠా వర్కర్స్‌కు ఉపాధి భరోసా కల్పించాలని ప్రసాద్ అన్నారు. కాకినాడ జిల్లాలో ఉన్న సివిల్ సప్లై అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని, అవసరమైతే పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి దృష్టికి తీసుకువెళ్తామని ప్రసాద్ అన్నారు. హమాలి కార్మికులను ఉసురు పెట్టొద్దని, ఎమ్మెల్యేస్ పాయింట్స్‌ను నమ్ముకుని 40 ఏళ్లగా పనిచేస్తున్నారని, రవాణా చార్జీల కోసం కార్మికుల ఉపాధి తగ్గించే ప్రయత్నాలు మానుకోవాలని, మూమెంట్ ప్రారంభం గాక మునుపే మా సమస్యలు పరిష్కరిం చాలని లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఆందోళన చేపడతామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, రామకృష్ణ, కోరాడ ప్రసాద్, రాంబాబు, సమ్మెటి రాజబాబు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధం కావాలి

అధికారులకు కలెక్టర్ నివాస్ ఆదేశం

విశాలాంధ్ర - కాకినాడ : సక్రమమైన కార్యచరణ ప్రణా ళికతో ఖరీఫ్ సీజన్-2024కు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఖరీఫ్ సీజన్-2024కు సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ జె నివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, స్టాక్ పాయింట్ల ద్వారా పంపిణీ, భవిష్యత్తు అవసరాలు, విత్తనాలు, ఎరువుల నాణ్యత పరీక్షలు బీ సీసీఆర్సీ కార్డుల పంపిణీ, పొలంబడి ద్వారా రైతులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఏడీఏలు, వివిధ మండలాల వ్యవసాయ అధికారు లతో చర్చించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యకలాపాలు, ఖరీఫ్-2024కు సిద్ధం చేసిన కార్యచరణ ప్రణాళికను వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ 2024-ఖరీఫ్ సీజన్లో సుమారుగా 97,543 హెక్టార్లలో వరి, మొక్క జొన్న, పత్తి, చెరుకు పంటలను సాగు చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని రైతులకు ప్రయో జనం చేకూర్చే విధంగా సక్రమమైన కార్యచరణ ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ సాగుకు సన్నద్ధం కావాలని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీపై పంపిణీ చేస్తున్న విత్తనాల వివరాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మార్కెట్లలో రైతులకు అమ్ముతున్న విత్తనాలు, ఎరువుల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించి, వారం రోజుల్లో వివరాలు సమర్పించాలని ఆయన తెలిపారు. కౌలు రైతు ధ్రువీకరణ పత్రాల (సీసీఆర్సీ)కు సంబంధించి ఈ సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కౌలు కార్డులు మంజూరు చేయాలన్నారు. తొలుత ఇప్పటికే కౌలు కార్డులు ఉన్న వారి రైతులకు కార్డుల పునరుద్ధరణ, కొత్త కార్డుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రైతులకు ప్రకృతి వ్యవ సాయంపై అవగాహన కల్పించాలన్నారు. రైతులు నాట్లు సకాలంలో వేసేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని నివాస్ సూచించారు.

మంచినీటి బోర్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం రామవరంలోని మూలారెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు, యువ నాయకుడు మనోజ్ రెడ్డి నల్లమిల్లి సత్యవతి మంచినీటి ట్యాంకు బోర్‌కి గురువారం శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మంచినీటి ట్యాంకు సరిగ్గా లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని మంచినీటి బోర్‌కి శంకుస్థాపన చేసినట్టు మనోజ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి గోపాల కృష్ణారెడ్డి, సర్పంచ్ గిరడా గంగా భవాని, మాజీ సర్పంచ్ తేనెల శ్రీను, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి(నెంబర్ వన్ శ్రీను) పాల్గొన్నారు.

పంచాయితీ సొమ్మును వెంటనే రికవరీ చేయాలి

విశాలాంధ్ర - సీతానగరం: పంచాయితీలో దోచుకున్న సొమ్మును వెంటనే రికవరీ చేయాలని పంచాయితీ వార్డు మెంబర్లు డిమాండ్ చేశారు. మండలంలో రఘుదేవాపురం గ్రామ పంచాయితీలో 76 లక్షల రూపాయలు అవకతవకలు జరిగాయని అధికారులు సర్పంచ్, పంచాయితీ కార్యదర్శికి నోటీసులు జారీ చేశారు. దీనిపై ఏ స్పందనా లేకపోవడంతో అధికారులు తదుపరి చర్యలకు దిగ్గారు. అయితే దీనిపై గురువారం గ్రామ వార్డు మెంబర్లు అయినా చుంద్రు సత్య ప్రసాద్, యలమటి వీర్రాజు, చుంద్రు బుజ్జి, మునికోటి అనంత లక్ష్మి, తాడి పైడమ్మ, గడుసుల వేణు మాధవ్, మాజీ ఉప సర్పంచ్ కాంద్రు శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ పంచాయితీలో ప్రజల సొమ్మును అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. పంచాయితీలో దోచుకున్న సొమ్మును వెంటనే పంచాయితీ కార్యదర్శి, పంచాయితీ సర్పంచ్ తిరిగి చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే డిప్యూటీ సిఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళతామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.

డప్పు కళాకారుల పింఛన్ల అవకతవకలపై దర్యాప్తు చేయండి

విశాలాంధ్ర - పెదపూడి : డప్పు కళాకారులకు కేటాయించిన పింఛన్లు అవకతవకలపై దర్యాప్తు చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రమైన పెదపూడి సచివాలయం-1లో అధికారులు, వాలంటీర్లు అక్రమార్కులతో కుమ్మక్కై నిబంధనలకు పాతరేసి అనర్హులకు మంజూరు చేశారని ఆయన ఆరోపించారు. ఇదే విషయమై డీఆర్డిఏ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన లేదన్నారు. జరిగిన దారుణాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యపై పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఉపాధి హామీ బకాయి వేతనాలు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం ఏవేమవరం గ్రామంలో గురువారం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు ఉపాధి కూలీల సమస్యల్ని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటయిన ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పవన్‌కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యం లో ఉపాధి హామీ పథకం నిధులు హార్టికల్చర్‌కి అనుసంధానం చేస్తూ సంతకం చేయడం అన్యాయమని దీని పునరాఆలోచన చేయాలని కోరారు. ఎందుకంటే ఉపాధి హామీ పథకంలో దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది కూలీలు పని చేస్తుంటే వారికి కేవలం 70 నుంచి 80 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని వీటిలో రాష్ట్ర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోతల విధిస్తూ అటు మెటీరియల్ 80%నిధులు పనులకి ఇటువంటి ఆర్టికల్చర్ పనులకి నిధులు డైవర్ట్ అయినాక ఉపాధి కూలీలకు పనులు ఎక్కడ కల్పిస్తారు. ఏ నిధులతో కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. దీనివలన ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని లక్ష్యం పక్క దారి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి పథకంలో అనేక పనులను కుదించారని కోనసీమ లాంటి ప్రాంతాల్లో చేపట్టేందుకు కేవలం వంటకాలు మురుగు డ్రైన్లు మాత్రమే పనులు ఉన్నాయని జంగిల్ క్లియరెన్స్ గాని గురపుడెక్క పనులను తొలగించారని, రైతుల పొలాల్లో మట్టి చదును చేసేటువంటి పనిని కూడా ప్రభుత్వం తొలగించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పనులన్నీటిని గుర్తించి ఉపాధి హామీ పథకంలో పెట్టాలని, 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు కల్పించే ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు, జిల్లా నాయకులు పొలమూరి శ్రీనివాస రావు,ఆనందరావు, మేట్లు అనంతలక్ష్మి, నాగదేవి, విజయలక్ష్మి పద్మా పాల్గొన్నారు.

పంట కాలువలో గుర్రపు డెక్క తొలగింపు

'విశాలాంధ్ర ఎఫెక్ట్'

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని జొన్నాడ నుండి చింతలూరు చేరుకునే కాలవ గట్టును ఆనుకుని ఉన్న ప్రధాన పంటబోదిలో గురువారం ఉపాధి హామీ కూలీలు గుర్రపు డెక్క ఆకు తొలగింపు కార్యక్రమం చే పట్టారు. ఇటీవల సమస్యను గుర్తించి విశాలాంధ్ర దినపత్రికలో వార్తను ప్రచురించగా ఉన్నతాధి కారులు స్పందించారు. వారి ఆదేశాలు మేరకు ఆయా సాగునీటి కాలవల్లో గుర్రపు డెక్క, తూటికాడ, ఆయా గడ్డి జాతి మొక్కలు ఉధృతంగా పెరగడంతో నీటి సరఫరాకు అంత రాయం కలుగుతుందని గుర్తించి ఉపాధి హామీ పథకం కింద కూలీలతో రైతుల ఉపయోగార్థం వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు గ్రామంలో ఉన్న పలువురు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

డ్రైనేజీలపై కట్టడాలను సత్వరమే తొలగించండి

- రైతుబజార్ సందర్శనలో
- కమిషనర్ వెంకటరావు ఆదేశం

విశాలాంధ్ర - కాకినాడ : డ్రైనేజీలను ఆక్రమించి వాటిపై శాశ్వత కట్టడాలు నిర్మిస్తే ఎలా? దీనివల్ల డ్రైనేజీలను శుభ్రం చేయడం చాలా కష్టతరమవుతోంది. పారిశుధ్య నిర్వ హణ కు ఆటంకంగా మారుతోంది. వెంటనే వీటిని స్వచ్ఛందంగా తొలగించి సహకరించండి. లేదంటే మేమే తొలగించాల్సివస్తుంది. అంటూ కాకినాడ నగర పాలకసంస్థ కమిషనర్ జే.వెంకటరావు కొంతమంది వ్యాపారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే డ్రైనేజీలను ఆక్రమించి వేసిన స్లాబ్‌లను తొలగించి ఖాళీ చేయాలని ఆదేశించారు. కాకినాడ ఆర్టీసీ కాం ప్లెక్స్ సమీపంలోని రైతుబజార్‌ను గురువారం ఆయన సందర్శిం చారు. అక్కడి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. రైతు బజార్‌లో రోజు వారి ఉత్పత్తి అయ్యే కూరగాయల వ్యర్థాల తరలింపుతో పాటు, ఇతర సమస్యలపై కూడా ఆయన ఆరా తీశారు. అదే ప్రాంగణంలో డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న తీరును గుర్తించారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సమ స్యలను చర్చించి పరిష్కరించేందుకు శుక్రవారం సాయంత్రం రైతుబజార్ వ్యాపారులు, ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారు. 9వ సర్కిల్లోనూ, సాంబమూర్తి నగర్ ప్రాంతా లలో జరుగుతున్న పూడికతీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. వర్షాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో డి-సిల్టేషన్ పనులను మరింత వేగవంతం చేసి వర్షాలు పడే సమయానికి ఎక్కడా ముంపు ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఆయన వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఏపీపీజీ ఈసెట్‌లో ఆదిత్య ఫార్మసి విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం-ఆదిత్య ఫార్మసీ కళాశాలల విద్యార్థులు 55 మందికి పైగా ఏపీపీజీ ఈసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డా సతీష్ రెడ్డి మాట్లాడుతూ అడపా విజయ్ కుమార్ ఏపీపీజీ ఈసెట్‌లో 160వ ర్యాంక్, టీఎస్ బయోకెమిస్ట్రీ పీజీసెట్‌లో 12వ ర్యాంకు, టీఎస్ ఫార్మసీ పీజీఈసెట్‌లో 68వ ర్యాంకు సాధించారని, అలాగే ఏపి పిజి ఈసెట్‌లో బి సాయి వందన 129వ ర్యాంకు, పిఎన్‌విడిజిఎల్ తులసికి 142వ ర్యాంకు, టిఎల్ లాలిత్య 184వ ర్యాంక్ సాధించారని తెలిపారు. ర్యాంక్ సాధించిన విద్యార్థులను డా ఎన్ సతీష్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రవిశంకర్, డాక్టర్ డి సతీష్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

శారీరక, మానసిక ప్రశాంతతకు యోగా సాధన

విశాలాంధ్ర - అమలాపురం : ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ వాగ్దేవి (ఇం మీ) స్కూలులో రెండు రోజుల యోగాసనాల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలను అభ్యసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ పరసా భరత్ మాట్లాడుతూ శారీరక, మానసిక ప్రశాంతతకు యోగా సాధన ఎంతగానో ఉపకరిస్తుందని, ప్రతీరోజు కొంత సమయం యోగ సాధనకు కేటాయించడం ద్వారా విద్యార్థులు ఒత్తిడి అనే భావనను సులభంగా అధిగమించి, ఉత్సాహంగా దిన చర్యలను ప్రారంభించవచ్చునని, అందుచేతనే పాఠశాలలో యోగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా శ్రీష్ఠి శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ, హృదయాన్ని, మెదడును పరిపూర్ణమైన రీతిలో అనుసంధానం చేసి, తద్వారా నిత్యనూతనమైన ఆలోచనలను, ఏకాగ్రతను పెంపొందించి, సృజనాత్మక శక్తిని జాగృతపరిచే మహోన్నత సాధనం మనిషిని సర్వశక్తివంతునిగా మలచగల సాధకం యోగా ప్రక్రియని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుబ్రహ్మణ్యం, వ్యాయామోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

41వ సచివాలయం ఆకస్మిక తనిఖీ

కార్యదర్శులపై కమిషనర్ మండిపాటు
11 మందికి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర - కాకినాడ : విధి నిర్వహణలో సచివాలయ కార్యదర్శుల అలసత్వంపై కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు కొరడా ఝళిపించారు. బాధ్యత రహితంగా పనిచేస్తున్నారన్న అభియోగంపై 11మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. గురువారం కాకినాడ గాంధీనగర్ 41 డివిజన్ ఏ-బి సచివాలయాలను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో అనేక లోపాలను గుర్తించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అడ్మిన్లు, వివిధ విభాగాల సచివాలయ కార్యదర్శుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రెస్ కోడ్ ఉల్లంఘించడం, సమయపాలన పాటించకపోవడం, రికార్డుల నిర్వహణలో అలసత్వాన్ని గుర్తించారు. అక్కడ ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అనేక లోపాలు బయటపడటంతో కమిషనర్ వెంకటరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇందుకు బాధ్యులైన రెండు సచివాలయాలకు చెందిన 11 మందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు దగ్గరగా మెరుగైన సేవలు అందించాల్సిన సచివాలయ కార్యదర్శులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే మరిన్ని కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. కాకినాడ నగరంలోని మిగిలిన సచివాలయాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎటువంటి లోపాలు కనిపించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పీవోడబ్ల్యూ పోరాటాలకు 50 వసంతాలు

- ప్రజల హక్కుల సాధనలో కీలకమైన పాత్ర
- ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు కె.ప్రసన్న

విశాలాంధ్ర - రాజానగరం : పివోడబ్లు పోరాటాలకు 50 వసంతాలనీ, ప్రజల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి వాటిని సాధించడంలో పివోడబ్లు కీలక పాత్ర పోషించిందని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షురాలు కె.ప్రసన్న అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యు) ఆవిర్భ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మండలంలోని సూర్యారావుపేటలో పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో సంఘం డివిజన్ నాయకురాలు మరికుర్తి వీరలక్ష్మి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా పివోడబ్ల్యు మహిళా సంఘం స్థాపించి 50 ఏళ్లు పూర్తి అయినట్లు చెప్పారు. అనేక చట్టాలు తీసుకురావడంలో క్రియాశీలకంగా పోరాడిందన్నారు.వరకట్న నిషేధ చట్టం, స్త్రీలకు ఆస్తి హక్కు, 33 శాతం రిజర్వేషన్,సమాన పనికి సమాన వేతనం వంటి చట్టాలు పివోడబ్ల్యు పోరాటలతోనే సాధించినట్లు చెప్పారు. విశిష్ట అతిథిగా హాజరైన అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షులు జన్నుపల్లి సత్తిబాబు మాట్లాడుతూ మహిళల రక్షణకు పివోడబ్లు అనేక పోరాటాలు చేసిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షులు జన్నుపల్లి సత్తిబాబు, కార్యదర్శి పి.వెంకట్ నాయుడు, మహిళా సంఘం నాయకులు తుమ్మల కళావతి, సత్యవతి, నక్క లక్ష్మి, తామర గౌరీ, దమ్ము సీత, రైతు సంఘం నాయకులు ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఈఓ

విశాలాంధ్ర - ఐ పోలవరం : మురమళ్ల దేవాదాయశాఖ నూతన మంత్రివర్యులు ఆనం రామ నారాయణ రెడ్డిని మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామి వారి ఆలయ విశిష్టత గురించి వివరించి, ఆలయానికి రావలసిందిగా ఆహ్వానించారు.

నగరపాలక సంస్థ - కాకినాడ

ఆర్.ఒ.సి.నెం. 430/23/ఎ9 తేది : 17-06-2024

వేలం నోటీసు

కాకినాడ నగరపాలక సంస్థ ఆధీనంలో గల గాంధీనగర్ ఓల్డ్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు గల షాపులో షాపు నెం. 3, 12, 15, 19 షాపులు, గాంధీనగర్ IDSMT షాపింగ్ కాంప్లెక్స్ నందు 2, 10, 11 షాపులు, బొగ్గవరపు ఆయుర్వేదిక్ డిస్పెన్సరి షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం.3, బంగారు వారి చౌల్ట్రీ కాంప్లెక్స్ నందు షాపు నెం.5, రేచర్లపేట మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం. 2 మరియు రాజ టాంక్ పార్కు నందు షాపు నెం. 1, 2, 3 అద్దె కొరకు బహిరంగ వేలం ది. **29-06-2024** మధ్యాహ్నం గం॥ **4.00** లకు నగరపాలక సంస్థ కార్యాలయములో కమీషనరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే మరియే ఇతర అధికారి వారిచే గాని వేలం నిర్వహించబడును.

పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా **రూ.20,000/-లు** డి.డి. రూపంలో ధరావత్తు చెల్లించి **రూ.50,000/-లు** బ్యాంకు గ్యారెంటి సమర్పించవలెను. హెచ్చుపాటదారుడు 6 నెలలు అద్దె మరియు జి.ఎస్.టి. ముందుగా చెల్లించవలెను.

ది.06-03-2018వ తేది గల తూర్పుగోదావరి జిల్లా గేజిట్ వేలం **నోటిఫికేషన్** నెం. **30/20218**లోని షరతులన్నియు ఈ షాపులకు వర్తించును. మిగిలిన వివరములన్నియు ఆఫీసు పనిదినములలో రెవెన్యు విభాగం నందు తెలుసుకొనవచ్చును.

కమీషనరు, నగరపాలక సంస్థ, కాకినాడ

పోలీసు సిబ్బందికి అభినందనలు

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా ప్రజలుకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కు వినియోగించుకొనుట కొరకు గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా సోషల్ మీడియా మాధ్య మాలను అదుపు చేస్తూ పుకార్లను ప్రజలు నమ్మకుండా ప్రత్యేకమైన అవగాహన సదస్సులు గ్రామాలలో నిర్వహించి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు కష్టపడి పనిచేసిన ఏలూరు జిల్లా పోలీస్ అధికారులను గురువారం జిల్లా ఎస్.పి. డి మేరీ ప్రశాంతి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రతి ఒక్కరిని అభినందిస్తూ పోలీసు అధికారులకు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.పి. మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో బాగా పనిచేశారని కొనియాడారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-టి నరసాపురం: విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపిపి దార బోయిన లక్ష్మీ, టిడిపి, జనసేన నాయకులు జయవరపు శ్రీరామూర్తి, అడపా నాగరాజు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలోని 60 పాఠశాలలకు 4133 మంది విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్టూడెంట్ కిట్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ కె. జోగేశ్వర రావు, మండల విద్యాశాఖాధికారులు టి.రామ్మూర్తి, ఎస్. కళ్యాణి, ప్రధానోపాధ్యాయులు బి ఎల్ స్వామి, ఆర్ వి జి కృష్ణా రావు, కె. కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పెండింగుపై సమీక్ష

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు నియోజవర్గంలో ఇళ్ల స్థలాల పెండింగ్ పై ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు రెవిన్యూ శాఖతో సమీ క్షించారు. గురువారం ఉంగు టూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యా ల యంలో నియోజక వర్గ రెవెన్యూ శాఖతో పలు విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులైన వారికి ఇచ్చిన ఇళ్లస్థలాల్లో ఏమైనా పెండింగులు ఉన్నాయా, నియోజక వర్గంలో ఏ మండలంలో ఇళ్ల స్థలాలపై సమస్యలపై అడిగి తెలుసు కున్నారు. అధికారులు అంకితభావంతో పనిచేసి ఉంగుటూరు నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావా లన్నారు. ఈ సమావేశంలో ఉంగుటూరు తహసీల్దార్ కె. శివయ్య, గణపవరం, భీమడోలు, నిడమర్రు మండలాల తహసీల్దారులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారులకు అభినందనలు

విశాలాంధ్ర-తణుకు : ఈనెల 10 తేదీ నుండి 17వ తేదీ వరకు హైదరాబాదులో జరిగిన ఆల్ ఇండియా అండర్ 15,17 నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటులో తణుకులోని చిట్టూరి సుబ్బారావు, గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులు సమ్మెట్ల హేమంత్, మానే మనోజ్ఞలు అండర్ 15 మిక్స్డ్ డబుల్స్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ విజయం సాధించడం ద్వారా త్వరలో చైనాలో జరగబోవు ఏషియన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో భారత బ్యాడ్మింటన్ జట్టు ప్రాబ బుల్స్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులను ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, క్రీడాకారులను శిక్షణ ఇచ్చిన కోచ్ లు సమ్మెట్ల సతీష్ బాబు, సుదర్శన్ లను అభినందిస్తూ త్వరలో చైనాలో జరుగు ఏషియన్ బ్యాట్మింటన్ లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ చిట్టూరి రీనా సాయి, జాయింట్ సెక్రెటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, స్కూల్ ప్రిన్సిపల్ పి రవీంద్ర, ఎస్ కే ఎస్ డి గ్రూప్ ఆఫ్ కాలేజీల సిబ్బంది తదితరులు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

జనసేన గజమాలతో సత్కారం

విశాలాంధ్ర- మండవల్లి: కూటమి చరిత్రాత్మక విజయం సాధించడంతో గురువారం కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను అలాగే మండవల్లి మండలం 70 సంవత్సరాలలో ఎన్నడూ లేని అత్యధిక భారీ మెజారిటీతో గెలిచినందుకు భైరవపట్నం పార్టీ ఆఫీసులో చాపరాల దుర్గాప్రసాద్, సజ్జ బాబి లను జనసేన మండల అధ్యక్షులు బోయిన రాజేష్, జనసేన నాయకులు వర్రే హనుమ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బోయిన రాజేష్ మాట్లాడుతూ తెలుగుదేశం,జనసేన, బిజెపి అధికారంలో లేనప్పుడు ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లాగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లి బాబి, గుడివాడ గణేష్, వీరవల్లి శివయ్య, గుడివాడ శివ,కునపురెడ్డి కోటేశ్వరరావు, గోల్కొండ చంద్రశేఖర్, నారగాని సాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల పరిషత్ పాలనా తీరు మారేనా?

ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం దక్కేనా!

విశాలాంధ్ర-చాట్రాయి: రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు పరిణామాలు వైసీపీ కంచుకోట బీటలు వారిన నేపథ్యంలో చాట్రాయి మండల పరిషత్ పాలనా తీరు మారేనా? ఇకనైనా ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం దక్కేనా....? అనేది చర్చనీయాంశం అవుతోంది. వైకాపాకి కంచుకోట అయిన చాట్రాయి మండలం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీటలువారిన విషయం తెలిసిందే. ఏక నాయకత్వం ఒకే నాయకుడు గుప్పెట్లో ఉన్న మూడు గ్రామాలలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా రంగంలో దిగిన కొలుసు పార్థసారథి తన ఖాతాలో వేసుకోవడం ఎన్నికలలో ఒక చరిత్రనే చెప్పాలి. పైగా సారథి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మాత్యులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో చాట్రాయి మండల పరిషత్ లో 18 గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు వైసిపి వారే ఇకనుండి పాలన ఎలా జరగబోతుంది అనేది ఆసక్తి కరమైన చర్చలు సాగుతున్నాయి. గతంలో మండల పరిషత్ మొత్తం కేవలం ఒకే ఒక వ్యక్తి అదుపు ఆజ్ఞలలో ఉండేది అన్నది జగమెరిగిన సత్యం. మండల పరిషత్‌లో సర్పంచుల భర్తలు ,ఎంపిటిసిల భర్తలు, పెత్తందారులు అధికార పార్టీ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా సభలో కూర్చోవడమే కాకుండా అధికారుల పైన వాదనలకు దిగేవారు బెదిరించేవారు. ఎంపీటీసీలు అయితే మా మాట ఎవరు వినడం లేదని అధికారులు మాకు కనీస గౌరవం ఇవ్వటం లేదని గగ్గోలు పెట్టేవారు. మండల పరిషత్ లో ఎజెండా కాపీలు ఇచ్చిన దాఖలాలు లేవు... సభలో జమా ఖర్చులు చెప్పిన దాఖలాలు లేవు... అటువంటి సందర్భంలో విశాలాంధ్ర ప్రచురించిన కథనాలపై విషం కక్కారు. కేవలం విశాలాంధ్ర కోసమే పత్రిక సమావేశాలు నిర్వహించి దుర్భాష లాడిన పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ నుంచి వచ్చిన నిధులు ఏ గ్రామంలో ఎంత పెట్టారో పెత్తందారులకు తప్ప ఎంపీటీసీలకు తెలవని పరిస్థితి అనాడు. విశాలాంధ్ర కథనాలతో తప్పని పరిస్థితుల్లో ఒక్కసారి లెక్కలు చెప్పారు. పరిషత్ కార్యాలయంలో ఆఫీసు పనివేళలో ఒక ప్రముఖ అధికారి మద్యం సేవిస్తూ వీడియోలు సాక్ష్యంతో విశాలాంధ్ర కథనం ప్రచురిస్తే అధికార పార్టీ నాయకులు మద్యం సేవించిన అధికారికి అండదండగా ఉండి తాగుతున్నది కూల్ డ్రింక్ అని పై అధికారికి రాసి పంపడం గమనార్హం. అప్పట్లో ఇంచార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన మురళీమోహన్ మండలంలో పాఠశాలల పనితీరును చక్కదిద్దడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధ్యాయుడుపై పై అధికారులకు ఫిర్యాదు చేయడం వలన కలెక్టర్ స్పందించి జిల్లా స్థాయి అధికారుల అధికారులతో ప్రత్యేక పరిశీలన చేయించారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడింది. అంగన్ వాడి సెంటర్ల పనితీరును మెరుగుపరిచారు. అటువంటి అధికారి వైసీపీ నాయకుల మాట వినడం లేదన్న సాకుతో చిన్నంపేటలో అనుమతి లేని ఇసుక తవ్వకాలపై పరిశీలన చేసి ఇబ్రహీంపట్నం నుండి ఇసుక తీసుకురావాల్సి ఉన్న చిన్నంపేటలో ఇసుక తవ్వకాలు జరిపారని నాణ్యతలేని ఇసుకతో రోడ్డు నిర్మాణం జరిగిందని రిపోర్టు రాసినందుకే సదరు అధికారిని బాధ్యతల నుండి తొలగించారు. అదే సందర్భంలో ఒక పంచాయతీ అధికారిని గ్రామాల పేర్లు మార్చుతూ సుదీర్ఘకాలంగా ఇదే మండలంలో ఉన్న వేరే చోటకు మార్పించలేదు. కక్ష సాధింపులకు కేసులు పెట్టడానికి అధికారిని వైసీపీ నాయకులు వాడుకోవడం గమనార్హం. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారిగా సుభాకర్ ఉన్నప్పుడు మండలం మొత్తంలో దారుణమైన అంచనాలు వేసినట్లు పనులు జరగకుండానే లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున వదంతులు వినవచ్చాయి. చిన్నంపేట తమ్మిలేరు కాజ్ వే వద్ద 80 ట్రిప్పులు గ్రావెల్ రూ.5 లక్షలకు నిధులు మంజూరుకు ప్రయత్నించగా విశాలాంధ్ర ప్రచురించిన కథనం హాట్ టాపిక్ గా మారింది. బూరు గూడెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీ పేరుతో ఒకే పనికి వివిధ శాఖల నుండి లక్షలాది రూపాయల నిధులు మార్చి పనులు జరగకుండానే అసంతృప్తిగా మిగిలిపోయాయని పెద్ద ఎత్తున వదంతులు వచ్చాయి. దీనిపైన నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య సమాచార హక్కు చట్టంలో వివరాలు అడిగారు. బూరుగగూడెం గ్రామంలో గ్రావెల్ తోలకాలలో ఒక ట్రిప్పు మట్టి పోయకుండా సుమారు రూ.27 లక్షలు మార్చినట్లు వెలుగులోకి రావడంతో ఆ తదనంతరం బూరుగగూడెంలో కంకర రోడ్లకు కొత్త కళ వచ్చింది.

వాయువేగంతో రోడ్లన్నీ కంకర పోయడం గమనార్హం. ఈ విధంగా మండలంలో అప్రజాస్వామిక పద్ధతిలో రాజ్యాంగ విరుద్ధంగా పరిపాలన సాగించిన పరిస్థితి. ప్రముఖ విద్యావేత్తగా ఉన్న చాట్రాయి జడ్పిటిసి అనేక సందర్భాల్లో పరిపాలన తీరు పైన అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేసినా అధికారుల తీరు ఎక్కడా మారలేదు సరి కదా మండల పరిషత్‌లో ఆమె కూర్చునే కుర్చీ మార్చి వేరే కుర్చీ చేసిన పరిస్థితి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధుల పేర్ల పట్టికలో ఆమె పేరు లేని పరిస్థితి. మండల పరిషత్‌లో కొందరు ఎంపీటీసీలను అధికారులు నేటికీ చూడని పరిస్థితి కొందరు సంతకాలకే పరిమితం. ఇకనైనా మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరికీ కనీసమైన గౌరవం దక్కుతుందా లేదా అనేది చర్చనీయాంశం అవుతుంది. సామాన్యులకు సముచితమైన స్థానం గౌరవం కల్పిస్తానన్న పార్థసారథి మాట ఆచరణ గీటురాయిగా నడిపించాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులు సాధించిన విజయాలే కళాశాలకు పేరుతెస్తాయి

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థులు సాధించిన విజయాలే ఆధ్యాపకులకు తద్వారా సంస్థకు పేరు తెచ్చిపెడతాయని తమిళనాడులోని త్యాగరాజర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎస్.భాస్కర్ అన్నారు. ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో "ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్" అనే అంశంపై మూడు రోజులు పాటు జరిగే వర్క్ షాప్ ను ఆయన గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఐక్యూ ఏసీ డీన్ డాక్టర్ ఎస్ రాజేష్ కోఆర్డినేటర్గా వ్యవహరిస్తున్నారు. అవుట్ కం బేస్డ్ విద్యా విధానములో జాతీయస్థాయిలో సుదీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల్లో అక్కడ దాదాపు మూడు దశాబ్దాల క్రితమే ఔట్ కం బేస్డ్ విద్యా విధానాన్ని అవలంబించడం వలన ఎన్నో మంచి ఫలితాలు సాధించాయని వెల్లడించారు. ఆ దేశాల ఆర్థిక ప్రగతి సాధించటంలో కూడా ఓబీసీ ద్రోహదపడిందన్నారు. భారతదేశంలో ఏటా 1.5 మిలియన్ ఇంజనీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్న వారిలో 10% మించి ఉద్యోగాలు లేదా ఉపాధి, పొందలేకపోతున్నారు అని పేర్కొన్నారు. దీనిని అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమల్లోకి తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా అధ్యాపకుడు విద్యార్థులు ఆకర్షించే విధంగా వారికి విద్యా బోధన చేయటం, కేవలం సిలబస్ కోసం ఎంపిక చేసిన సమయమే కాకుండా విద్యార్థి ఆ సబ్జెక్టులో పరిపూర్ణత సాధించేలా పాఠ్యాంశాల బోధన ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంపొందించు కుంటూ విద్యార్థులను మరింతగా తీర్చి దిద్దితేనే భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థిని తీర్చిదిద్దటంలో అధ్యాపకులు నైపుణ్యమే ప్రధానంగా నిలుస్తుందని ఆయన విశ్లేషించారు. అధ్యాపకులు

ఏడాదికి ఒక్కసారి తమ పరిశోధన అంశాలపై, బోధన అంశాలపై న తమకు తాముగా విశ్లేషణ చేసుకుంటే వచ్చే ఏడాదిలో అంతకన్నా మెరుగుగా ఫలితాలు సాధించాలని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సాంకేతిక విద్యారంగంలో నిపుణులు డాక్టర్ ఎం.జగపతి రాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానములో విద్యార్థి ఉత్తీర్ణతకు సంతృప్తి పడటం కాకుండా పాఠ్యాంశాలపై పరిశోధనలపై సమాజంపై పూర్తి అవగాహనతో విద్యార్థి బయటకు వెళ్లాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టారని, అందుకు అనుగుణంగా అధ్యాపకులు కూడా విద్యా విధానంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేసేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, డీన్స్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-భీమడోలు: జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా , పంచాయితీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యాటక శాఖ మాత్యులు గా భాద్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం ఆ పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భం గా మండల అధ్యక్షులు ప్రత్తి మధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వం లో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి భాట లో పయనించడం ఖాయం అని పేర్కొన్నారు,, పవన్ కళ్యాణ్ గారి కి ఇచ్చిన అన్ని మంత్రిత్వ శాఖ లకు పూర్తి స్థాయి న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తాటి మళ్ళ రామ్మూర్తి, దుర్గా పల్లవి, ఈటకోట సత్య కృష్ణ, నీలం అజయ్, ముప్పిరిశెట్టి దుర్గారావు, పంతం నరసింహ మూర్తి, కనుమూరి లీల కృష్ణ, మామిడి శ్రీను, ఐద్రి వెంకటేశ్వరరావు, ఘంటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎ.పి.బహుజన జేపీసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర -భీమవరం: ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ హక్కులు, వారి సాధికారతే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎ.పి.బహుజన జెఎసి నాయకులు పేర్కొన్నారు. జెఎసి వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం భీమవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జెఎసి మూడేళ్ల ప్రస్థానంలో బహుజనులకు దగ్గరయ్యామని, జెఎసి జెండా, లోగో, రంగు తో వారి హక్కులు సాదించామని గుర్తుచేశారు. జెఎసితో తమకు న్యాయం జరుగుతుందని ఎందరో సామాన్యులు తమతో కలిసి ప్రయాణం చేస్తున్నారని వారు గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా తమ కార్యకలాపాలను మరింత విస్తరిస్తామని వారు గుర్తు చేశారు. రాజకీయాలను లక్ష్యం గా చేసుకుని అంబెడ్కర్ విగ్రహాలపై దాడులు జరుగుతున్నాయని దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, అంబెడ్కర్ విగ్రహాల వద్ద సిసి కెమెరా లను అమర్చాలని వారు డిమాండ్ చేశారు. తొలుత జెఎసి జెండా ను నాయకులు ఆవిష్కరించి వందనం చేసి అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జెఎసి వ్యవస్థాపకులు తాళ్లూరి మధు, గౌరవాధ్యక్షులు కాటం స్టాన్లీ, రాష్ట్ర అధ్యక్షుడు కోన జోసెఫ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందెల జార్జి, నాయకులు బిరుదుగడ్డ రమేష్ బాబు, బుర్ఖుధా బుంగ ఆదాము, గరికిముక్కు ఆలీషా, ఇల్లూరి సంపత్, గుల్లంకి కుమార్ జాన్సన్, జొన్నల వజ్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కలిదిండి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గురువారం మండలంలోని మట్టగుంట గ్రామంలో కేక్ కటింగ్ చేసి రవీంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు

మాట్లాడుతూ రవీంద్ర గత ఐదు ఏళ్లుగా జగన్ ప్రభుత్వం మీద అనేక పోరాటాలు చేసి, రాష్ట్రమంతటా పర్యటించి బీసీలను చైతన్యవంతులు చేసి ఎన్డీఏ కూటమి విజయానికి విశేష కృషి చేశారని తెలిపారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టిన రవీంద్ర తెలుగుదేశం పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో పోలిట్ బ్యూరో సభ్యునిగా నేడు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులుగా పని చేయడం పై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిడి. వీరబ్రహ్మం, అంద్రాజు. రాజు దుర్గారావు, ఒడుగు. గణపతి, నల్లమోతు. వెంకటేశ్వరరావు, తిరుమల శెట్టి. ఈశ్వర పరశురాముడు, కోపనాతి. శంకర్, కోపనాతి. లక్ష్మీనారాయణ, మోకా. రామారావు, తిరుమణి. వీర్రాజు, పొన్నాల. తాతారావు తదితరులు పాల్గొన్నారు.

వంటకాలవల అభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని మేజరు, మైనరు పంట కాలువలు, మురుగు కాలువలలో పేరుకుపోయిన గుర్రపు డెక్క,తూటుకాడలను వెంటనే నిర్మూలించాలని, మురుగు, పంట కాలువల లో పేరుకుపోయిన మెరకను తీయించి, కట్టలు పటిష్టపరిచికాలువలకు మరమ్మత్తులు చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ కౌలురైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మరొక రెండు వారాల నుంచి నెల రోజులలో వరి నాట్లు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని ఈ దశలోపంటకాలువలకు నీరు విడుదల చేయకముందే పనులు పూర్తి చేస్తే రైతులకు మేలు కలుగుతుందనిరైతు సంఘం నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పామర్రు నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులు వర్లకుమార్ రాజా ఈ విషయం పై దృష్టి సారించి మొవ్వ మండలంలోని రైతులు, కౌలు రైతులకు న్యాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించే దిశలో శాసనసభ్యులు కృషి చేస్తారనేఆశాభావాన్ని సైతం వారువ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ సిద్ధంగా ఉంది కావున సంబంధిత అధికారులతో చర్చించి మండలంలోని మేజర్,మైనర్ కాలువలలో పూడికతీత పనులు తీయించాలని, కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని ఏపీ కౌలు రైతు సంఘం విజ్ఞప్తి చేసింది.

ఉల్లంపర్రు - మార్టేరు ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పుకు ప్రాథమిక పనులు

విశాలాంధ్ర- పోడూరు: నరసాపురం- అశ్వారావుపేట ఆర్ అండ్ బి రోడ్ లో పాలకొల్లు సమీపంలోని ఉల్లంపర్రు వద్ద నుండి మార్టేరు వరకు 11 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డును వెడల్పు చేసే పనులలో భాగంగా ప్రస్తుతం ప్రాథమిక పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 6.70 మీటర్ల వెడల్పు ఉన్న ఈ రోడ్డును 10 మీటర్ల వెడల్పు చేయడానికి సి ఆర్ ఐ ఎఫ్ నిధుల నుండి పనులు మొదలుపెట్టారు. ఇందుకు సంబంధించి ఉల్లంపర్రు నుండి మార్టేరు వరకు 10 మీటర్ల వెడల్పు చేయడానికి ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ చేశారు. మార్కింగ్ లోపలకు ఉన్న చెట్లను మార్టేరు వైపు నుండి తొలగించే పనులు జరుగుతున్నాయి. జిన్నూరు వద్ద రామసేత కాల్వపై ఉన్న కల్వర్టును వెడల్పు చేసి నిర్మించారు. రోడ్ పొడవునా మార్కింగ్ కు లోపలకు వచ్చిన ఆక్రమణలు, నిర్మాణాలను తొలగిస్తారు. తరువాత మార్జిన్ అభివృద్ధి పరిచి రోడ్డు వెడల్పు నిర్మాణం పనులు చేపడతారు. పాలకొల్లు -మార్టేరు రహదారి పై ట్రాఫిక్ ఎక్కువగా ఉండటం రోడ్డు పక్కన మార్జిన్లు సరిగా లేకపోవటం వాహనాల వేగం వంటి కారణాలతో ఇటీవల తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాల బారిన పడిన వాహన చోదకులు కొందరు గాయాలతో బయటపడుతుండగా కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ రహదారి నిర్మాణం త్వరగా పూర్తయితే ఈ రహదారిపై ప్రయాణం నిశ్చింతంగా ఉంటుందని ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని ఈ రోడ్డుపై తరచుగా ప్రయాణించే వాహనదారులు, వాహన చోదకులు ముఖ్యంగా పాలకొల్లు మార్టేరు మధ్య గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - నిడమర్రు: చిననింద్రకొలనులో నేను బడికి పోతా కార్యక్రమం నిడమర్రు మండలం చిననింద్రకొలను (పత్తేపురం) హైస్కూలు విద్యార్థులు గురువారం నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలలోనే ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ-2 కె రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.వి. సత్యనారాయణ, సి.ఆర్.పి దాసు, ఉపాధ్యాయులు సుబ్బరాజు, గోపి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

విశాలాంధ్ర-వీరవాసరం: విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యార్థుల స్కూలు కిట్స్ ను విద్యార్థిని, విద్యార్థులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రద్ధతో విద్యనభ్యసించుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతోపాటు సంస్కారాన్ని అలవర్చు కోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు, ఎమ్మెల్యే తనయుడు పులపర్తి ప్రశాంత్, మద్దాల తాతారావులను పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పూలమాలలు, శాలువా లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుండా జయప్రకాష్ నాయుడు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, వైస్ ఎంపీపీ అడ్డాల రాము, ఎంఈఓలు రాజేష్, శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యా యులు జుత్తిగ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గుండా రామకృష్ణ, తోలేరు సర్పంచ్ వేంద్ర లీలాకృష్ణ, ఎంపిటిసి గుల్లిపల్లి విజయలక్ష్మి, వీరవల్లి చంద్రశేఖర్, కెవిఎల్, సమగ్ర శిక్షా అభియాన్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సంఘ విద్రోహ అసాంఘిక కార్యకలాపాలకు బానిసలు అవుతున్న యువతపై చర్యలు తీసుకోవాలని కొయ్యలగూడెం సమైక్య యూత్ సభ్యులు ఎస్సై జి జె విష్ణువర్ధన్ కు తెలియజేశారు. సమైక్య యూత్ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలోనే కాకుండా మండలంలో పలు గ్రామాలలో యువత గుంపులు గుంపులుగా కూర్చొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వారి యొక్క ఆరోగ్యాలను చెడు వ్యసనాలకు అలవాటు చేసుకొని పాడు చేసుకుంటున్నారని, వారిని నమ్ముకుని ఉన్న కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు,గణనీయంగా పెరిగాయని, ఈ చట్ట విరుద్ధ కార్యకలాపాల వల్ల పట్టణ వాసులకు ప్రతికూల ప్రభావం చూపుతుందని మరీ ముఖ్యంగా యువతకు ఈ పరిస్థితి తీవ్ర సమస్య సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యకలాపాలు చట్టవిరుద్ధమే కాకుండా మండలంలో నేరాలు సామాజిక రుగ్మతల పెరుగుదలకు దారితీస్తుందని అన్నారు.అటువంటి పదార్థాలు సులభంగా లభ్యమగుట వలన అనేకమంది వ్యక్తుల వారి కుటుంబాల జీవితాలను నాశనం చేస్తుందని,వ్యసనం ఆరోగ్య సమస్యలు, జీవన నాణ్యతలో సాధారణ క్షీణతకు దారితీస్తుందని తెలిపారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య యూత్ అధ్యక్షుడు గంగిరెడ్ల సతీష్ కుమార్, చెప్పుల మధుబాబు, నక్క బాబి, బోడ సాగర్ బాబు, త్రిమూర్తులు, శ్రీకాళహస్తి రమణ, మద్దిపాటి మధుబాబు, జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ విడతల వారి విడుదలలో గందరగోళం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల గందరగోళంగా మారింది. ఎప్పుడు ఏ రైతుల ఖాతాలో జమవుతుందో.... ఎందుకు ఆగిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది . వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను కేంద్రం ఎలాగూ గుర్తించడం లేదు. నిబంధనలకు అనుగుణంగా వ్యవసాయ భూమి ఉన్న రైతులకు పథకాన్ని అందించడంలోనూ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. 17 విడతలలో కృష్ణాజిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతుల సంఖ్యను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది. ఎరువులపై రాయితీలు తగ్గించడం, డీజిల్ పై ప్రభుత్వాలు పన్నుల మోత మోగించ టం తో ట్రాక్టర్ కిరాయిలు భారీగా పెరిగిపోయాయి. దీంతో వ్యవసాయ పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగిపోయాయి. ఎకరం విస్తీర్ణంలో వరి పండించాలన్న రూ. 40 వేలు వ్యయం అవుతుంది. చెరకు, పసుపు, కంద, మిర్చి, అరటి తదితర వాణిజ్య పంటలు పండించాలంటే రూ లక్షకు పైగా వ్యయం అవుతుంది. ఈ క్రమంలోనే రైతులకు పకింత ఉపశమనం కలిగించటానికి కేంద్రం పి ఎం కిసాన్ సమ్మాన్ ప్రవేశపెట్టింది. పెట్టుబడి సాయంగా రైతులకు ఏటా మూడు తపాలుగా రూ. 6 వేలు జమ చేస్తుంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 17 వ విడత కృష్ణా జిల్లాలో 1,11,604 మంది రైతుల ఖాతాల్లో 22 కోట్ల 32 లక్షల 08 వేలు జమ చేశారు. ఒక్కో రైతుకు ఖాతాలో ఎప్పటిలాగే ఈ దఫా రూ. 2 వేలు చొప్పున జమయ్యాయి. మొదటి విడత లబ్ధి పొందిన రైతులతో పోలిస్తే రైతుల సంఖ్య గణనీయంగా తగ్గింది . మొదట విడుదల 1,88,426 మందికి లబ్ధి చేకూరింది . వీరితో పోలిస్తే 76,822 మంది లబ్దిదారులు తగ్గిపోయారు. 16 విడతల్లో కేవలం 66,219 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే కేంద్రం సమ్మాన్ నిధిని జమ చేసింది.

గౌరవవేతనాల చెల్లింపుల్లో అవకతవకలు

విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ల గౌరవ వేతనాలు చెల్లింపులో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని టిడిపి ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ, 19వ వార్డు కౌన్సిలర్ కడలి సౌజన్య భర్త నాగమల్లేశ్వరరావులు కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. మార్చి 30న జరిగిన నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ హాజరు కాకపోవడంతో వైస్ చైర్ పర్సన్ రెడ్డి హేమసుందరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారని, అయితే ఆ సమావేశానికి చైర్మన్ హాజరైనట్టు చూపి రూ.12 వేలు గౌరవ వేతనం చెల్లింపు జరిగిందని, మే 31న జరిగిన కౌన్సిల్ సమావేశానికి చైర్మన్‌తో పాటు 8మంది కౌన్సిలర్లు హాజరు కాగా తొమ్మిది మందికి గౌరవ వేతనం చెల్లించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ హాజరైతే రూ.12వేలు, కౌన్సిలర్లు హాజరైతే రూ.2,500 గౌరవ వేతనం చెల్లించాల్సి ఉంటుంది. అయితే సమావేశాలకు చైర్మన్లు, కౌన్సిలర్లు హాజరు కాకపోయినా హాజరైనట్టు చూపుతూ వారికి గౌరవ వేతనం చెల్లించడంపై కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి, మేనేజర్ నూకరాజు, బి గుమస్తా శ్రీహరిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం.. అవగహన ర్యాలీ

విశాలాంధ్ర - మామిడికుదురు : యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని యోగా గురువు ఆకుల ఖేతన్ అన్నారు. మామిడికుదురు లోని ఖేతన్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. మామిడికుదురు నుండి నగరం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిత్యం యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఒత్తిడి దూరం చేస్తుందని దీర్ఘ కాలిక రోగాల నుండి ఉపశమనం పొందవచ్చని ఖేతన్ అన్నారు. యోగా ద్వారా బిపి, షుగర్ నియంత్రణలో ఉంటుందని అంతేకాకుండా వివిధ రకాల వ్యాధులు యోగా చేయడం వల్ల దూరం అవుతాయని, యోగా కలిగే లాభాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోట బ్రహ్మానందం, మెండా ఆదినారాయణ, కడలి నూకరాజు, నయినాల సత్యదుర్గా ప్రసాద్, రఘురామయ్యా, బత్తుల శ్రీదేవి, అరుణ, లీల, నానాజీ, కంచి నాగరాజు, గెద్దాడ ప్రసాద్, బత్తుల శ్రీనివాస్, హేమ, సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

ఆపద్బాంధవులకు అండగా మానవతా సంస్థ

విశాలాంధ్ర- దేవరపల్లి: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటానికి మానవతా సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని దేవరపల్లి మండలమానవతా సంస్థ అధ్యక్షుడు ఈడుపుగంటి నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు కేశిరాజు రాజకుమార్ పేర్కొన్నారు దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామానికి చెందిన ఆలమండ వీరబ్రహ్మం కు చక్కెర వ్యాధి వలన కాలు కోల్పోవడం వలన మానవతా సంస్థ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కేశిరాజు సీతారామయ్య 3000 రూపాయలు మానతా సంస్థ జిల్లా కమిటీ సభ్యుడు బల్ల సూర్యచక్రం 2000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా నాగేశ్వరరావు రాజకుమారు మాట్లాడుతూ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి స్ఫూర్తితో రాష్ట్రంలో అన్ని శాఖలు మానవతా స్ఫూర్తితో పనిచేస్తున్నాయని అన్నారు ఆపదలో ఉన్న వారిని తక్షణం ఆదుకోవడం ప్రమాదాలలో సర్వం కోల్పోయిన వారికి తక్షణ సహాయం అందించటం లో మానవతా సంస్థ ముందుంటుందని అన్నారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరపల్లి మండల గౌరవ అధ్యక్షుడు సీతారామయ్య తన పెన్షన్ లో ప్రతి నెల క్రమం తప్పకుండా 3000 రూపాయలు దేవరపల్లి మండల మానవతా సంస్థకు అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు బలుసు సత్యనారాయణ పప్పు వెంకట రామారావు ఆచంట సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు

టీడీపీ నేత పుట్టాకు మాతృవియోగం

విశాలాంధ్ర - పెదపూడి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ సొసైటీ అధ్యక్షులు పుట్ట గంగాధర్ చౌదరి మాతృమూర్తి అమ్ములు(75) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గంగాధర్ చౌదరి, వారి కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. ఆమె మృతికి సంతపాన్ని ప్రకటించారు.

'నేను బడికి పోతా' అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరం మండలంలోని ఆర్ ఏనుగుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి బడి బయట పిల్లలను గుర్తించేందుకు ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమం అవగాహన ర్యాలీని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కోనా హెలీనా, సిహెచ్. వీర బ్రహ్మానందం పాల్గొని మాట్లాడుతూ నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా బడి బయట పిల్లలను, బాల కార్మికులను, వివిధ కారణాల వలన చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించి వారిని బడిలో చేర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి ఎం అర్జున్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆది బాబు, తదితర సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యనారాయణ రాజుకు పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర - సీతానగరం: మాజీ తహశీల్దార్ సత్యనారాయణ రాజుకి ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలో గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో పదవి విరమణ చేస్తున్న తహశీల్దార్ సత్యనారాయణ రాజుకి శాలువా కప్పి పుష్ప గుత్యం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీతానగరం మండలంకు సేవలు అందించి ఇటీవలే ఎన్నికల సమయంలో కలెక్టర్ కార్యాలయానికి విధులు నిర్వహించడానికి వెళ్లి పదవి విరమణ చేస్తున్నారు అని అన్నారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నెల్సన్ పాల్ బాబు, డిటిమూర్తి, అర్‌ఐ లక్ష్మి దేవి, జూనియర్ అసిస్టెంట్ మురళీ, వి ఆర్ ఒలు, విఆర్ఎలు కంప్యూటర్ అసిస్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

నీటిని రక్షించు .. ప్రకృతిని ప్రేమించు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలబాలికల అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశాల ప్రకారం, ప్రభుత్వ ఉన్న తాధికారుల పర్యవేక్షణలో, మండ లంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గురువారం బాల బాలికలతో ప్రాణకోటికి జీవనాధారమైన నీరును సంరక్షిద్దాం మానవాళిని కాపాడుకుందాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. గండేపల్లి, మల్లేపల్లి, బొర్రంపాలెం, సుబ్బయమ్మ పేట, ఎన్టి రాజాపురం, జెడ్ రాగంపేట, నీలాద్రి రావు పేట, తాళ్లూరు, గోపాలపురం, సింగరంపాలెం గ్రామాల్లో బాల బాలికలు ర్యాలీగా బయలుదేరి గ్రామం అంతటా తిరిగి "నీరే ప్రాణం దానికి మీరే రక్షణ కవచం", "నీటిని వృధా చేస్తే రేపటి తరాలకు మిగిలేది కన్నీరే", "నీటిని రక్షిద్దాం కరువును తరుముదాం", ' ప్రతి నీటి బొట్టు ప్రగతికి మెట్టు" అనే నినాదాలతో ప్లకార్డులు పట్టుకుని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో హనుమంతరావు, ఈఓ, పిఆర్డి మూర్తి, ఎంఈఓ నాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గొడుగుల పంపిణీ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న మొత్తం 60 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు గురువారం గొడుగులను పంపిణీ చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు వానలో తడవకుండా సమయానికి బడికి రావడానికి అవసరమైన గొడుగులను అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ సేవానిరతిని ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలంలోని యూజీ పాలెం, వెలిచెరు గ్రామానికి చెందిన బొల్లం వెంకన్న, వయసు 47 సంవత్సరాలు, కూలి పని చేసుకుని జీవిస్తున్నాడు.కుమారుడు, కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసై 19వ తేదీన రాత్రి పురుగుల మందు తాగాడు. సదరు విషయం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేయగా, సదరు మందు తాగిన వ్యక్తిని రాజమహేంద్రవరం హాస్పిటల్ నందు జాయిన్ చేశారు. 20 తేదీన ఉదయం సుమారు పదిన్నర గంటలకు చికిత్స పొందుతూ చనిపోయినట్లు డాక్టర్ తెలియజేశారు. మృతుని సోదరుడు బొల్లం నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్ శ్రీనివాసు తెలిపారు.

ఆదిత్యలో మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలో గల ఆదిత్య గ్రూప్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థి తల్లిదండ్రుల సమావేశంలో ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు తమ కర్తవ్యాన్ని లక్ష్యాలను నిరంతరం గుర్తెరిగి మసలుకోవాలి అన్నారు. ఆదిత్య పై అపార నమ్మకంతో తమ చిన్నారులను తమ సంస్థలో చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థి ఉన్నతికి ఆదిత్య యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందని, అయితే తల్లిదండ్రులు మీ వంతు సహకారం ఆదిత్యకు అందిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం ఎంతో సులభం అని తెలిపారు. క్రమశిక్షణతో ఏ రోజు పాఠాలను ఆ రోజు అవగతం చేసుకుని అనుమానాలను ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకుంటే ఉత్తీర్ణత సాధించడం పెద్ద కష్టం కాదు అని మంచి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగంతో మీ చిన్నారులను తీర్చిదిద్దటానికి మీరు మేము కలిసి ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల డీన్ ఏ మాధవరావు. వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా సతీష్ ప్రసంగం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది.

కానూరు గ్రామంలో రైతు సదస్సు...

విశాలాంధ్ర - పెరవలి : రీచ్ యువర్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా గురువారం కానూరు గ్రామంలో ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్తలు పలు విషయాలపై రైతులకు అవగహనా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కో ఆర్డినేటర్ వెంకట నరసింహారావు మాట్లాడుతూ ప్రతీ పంచాయితీకి శాస్త్ర వెత్తలు చేరువగా ఉండాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ విశ్వవిద్యాలయం రీచ్ యువర్ పంచాయతీ కార్యక్రమం నిర్వహించామని అన్నారు.ప్రస్తుత రాబోయే సీజన్లో వరిలో పాటించాల్సిన పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు అమ్మాజి హైమాజ్యోతి మండల వ్యవసాయ శాఖ అధికారి మేరీ కిరణ్ సర్పంచ్ మధు పూర్ణచంద్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర - కొవ్వూరు : అందుబాటులో ఉన్న యంత్రాల ద్వారా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణ మున్సిపల్ కార్యా లయం ఆవరణలో ఉన్న సుమారు 35 లక్షలతో కొనుగోలు చేసిన జెసిబిని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ శానిటేషన్ అధికారులు సిబ్బంది పారిశుద్ధంపై మరింత శ్రద్ధ వహించాలన్నారు ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున ఈ విషయమై అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు అధికారులు సిబ్బంది వహించాలన్నారు . ఇప్పటికే కాకినాడ వంటి నగరాల్లో డయేరి యావ్యాప్తి చెందిందని అందువల్ల మరింత జాగ్రత్త విధులు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవన రత్నకుమారి, మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ , మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు. మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే ముప్పిడి నిర్వహించారు.

సాహిత్య రంగంలో గుబ్బం ధర్మోజీరావు ' సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - రాజోలు : సాహిత్య రంగంలో కవిగా స్వర్గీయ డాక్టర్ గుబ్బం ధర్మోజీరావు చేసిన సేవ లు చిరస్మరణీయ మని ప్రముఖులు ప్రశంసిం చారు. రాజోలు మండ లం తాటిపాక గ్రామంలో దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం గుబ్బం ధర్మోజీరావు సంస్మరణ సభ రాజోలు వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గుబ్బం ధర్మోజీరావు చిత్రపటాలకు నాయకులు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడుతూ దళిత చైతన్య వేదిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చెయ్యడమే కాకుండా సామాజిక సేవ రంగంలోనూ, సాహిత్య రంగంలోనూ సేవలు చేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ బావాజలన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళుతుందన్నారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 15 మంది ప్రముఖులకు స్వర్గీయ డాక్టర్ గుబ్బం ధర్మోజీరావు స్మారక పురస్కారాలను దళిత చైతన్య వేదిక ప్రదానం చేసింది. కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, సమన్వయ కర్త బత్తుల జనార్ధనారావు, చిలకపాటి శ్రీధర్, మందపాటి మధు, గోగి మోహన్, పొన్నమాటి భాస్కర్, తెన్నేటి నాగేశ్వరరావు, చుట్టుగుళ్ళ సత్యనారాయణ, రిటైర్డ్ ఎంఈఓలు నీతిపూడి చంద్రరావు, కోట రామ్మోహన్ రావు, భూపతి వెంకటపతి, కాకర తాస్కెంట్, పీతల రామచంద్రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, ఆత్రేయపురం మండలం తహశీల్దార్ వారి కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు మండల తహశీల్దార్ ఎం వెంకట రామయ్య వారి అధ్యక్షతన కరుటూరి నరసింహారావు, దొడ్డపనేని త్రినాథ్, మొగతడకల శ్రీహరి, కాయల జగన్నాధం, తోటకూర సుబ్బరాజు, ముదునూరి సుబ్బరాజు అను ప్రముఖుల సారాధ్యములో ఘనముగా నిర్వహించారు. సదరు కార్యక్రమములో తహశీల్దార్ వారు మాట్లాడుతూ సుమారు 400 సంవత్సరముల వైభవం కలిగిన రెవెన్యూ శాఖ యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను తెలియజేసియున్నారు. ఆదేవిధముగా రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించి వివిధ స్థాయిల్లో పదవీ విరమణ పొందిన జల్లి కేశవరావు,(రిటైర్డ్ తహశీల్దార్), కొంపెల్ల ప్రసాదరావు, (రిటైర్డ్‌ఉప తహశీల్దార్), పోతాప్రగడ రామ కృష్ణ (రిటైర్డ్ సీనియర్ సహాయకులు) పుసులూరి విశ్వనాధం (రిటైర్డ్ గ్రామ రెవెన్యూ అధికారి) అనువారలకు ప్రస్తుత తహశీల్దార్ వారు సన్మానం చేసి సత్కరించియున్నారు, ఆదేవిధముగా తహశీల్దార్ వారి కార్యాలయం నందు సుదీర్ఘ కాలముగా నైట్ వాచ్ మన్‌గా పనిచేస్తూ, ఈ నెల ఆఖరుకు పదవి విరమణ చేయనున్న కట్టుంగ కాంతారావుకు ప్రశంసా పత్రం అందజేసి అభినందించియున్నారు. రెవెన్యూ డే సందర్భముగా తహశీల్దార్ వారిని కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ రెవెన్యూ అధికారులు దుస్సాలువతో ఘనముగా సత్కరించియున్నారు. సదరు కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది మరియు గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: అనుభవజ్ఞుల సూచనలు సలహాలు తీసుకొని పని చేస్తే, వృత్తిలో నైపుణ్యత పెరుగుతుందన్నారు ఉండ్రాజవరం తహసిల్దార్ కె నవీన్ కుమార్. గురువారం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా విశ్రాంత విఆర్ఓ బొద్దుల బంగారయ్యకు శాలువా కప్పి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పాలనలో మరింత పారదర్శకత కోసం రైతులు, ప్రజలు, రెవెన్యూ ఉద్యోగుల నుండి సూచనలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం మండల జెఎస్పి అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, మండల వీఆర్వోలు, విఆర్ఏలు, సర్వేయర్లు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆలమూరు : ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు నిర్వహించాలని వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఆలమూరు మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రెవిన్యూ కార్యాలయం వద్ద తాసిల్దార్ డివిఎన్ అనిల్ కుమార్ నేతృత్వంలో రెవెన్యూ శాఖలో పదవీ విరమణ పొంది ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సత్కరించారు. అనంతరం గ్రామాల్లో రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు పట్ల, భూ వ్యవహారాలు, అడంగల్, 1బీ, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

కరప : కరప మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూడేను

పురస్కరించుకుని తహశీల్దార్ రామకోటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ అనిల్, ఆర్‌ఐ మాచర్రావు, వీఆర్వోలు ఆధ్వర్యంలో రెవెన్యూ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కోటేశ్వరరావు మాట్లాడుతూ 1786లో రెవెన్యూ వ్యవస్థ ఏర్పడిందని, రెవెన్యూ విధులలో భాగంగా భూముల వివరాలు, నీటి తీరువా పన్నులు వసూలు ఎన్నికల భాగస్వామ్యంలో కీలక భూమిక రెవిన్యూ వ్యవస్థ ద్వారా జరగడం, కీలకమైన సర్టిఫికెట్లు, పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించుట, భూమి సర్వేలు, మొదలగు అనేక కార్యకలాపాలను రెవెన్యూ వ్యవస్థ ద్వారానే నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మాజీ విఆర్ఓ కొండలరావు, కాకినాడ ఈశ్వరరావులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు భరణి కుమార్, రామకృష్ణారెడ్డి, నాగరాజు, కిషోర్, శ్రీనివాసరావు, సవరపు చిన్న పాపారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : ప్రస్తుత పరిపాలనా పరంగా ఉన్న వివిధ శాఖలన్నీ ఒకప్పుడు రెవెన్యూ శాఖలో మిళితమై ఉండేవని, ప్రస్తుతం విభజన జరిగి వేరు వేరు శాఖలుగా తమ విధులు నిర్వహిస్తున్నాయని తాళ్లపూడి తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఏ.యస్.ఓ జోడాల వెంకట్ వ్యవహరిస్తూ శాఖ పరిణామ క్రమం, శాఖ గొప్పతనం వివరించారు. తహసీల్దార్ శ్రీనివాస్ ముఖ్య అతిథి గా విచ్చేసారు. భూమి పై హక్కు లు ఉన్న ప్రతి ఒక్కరూ వారి వారి రెవెన్యూ రికార్డులను తరచూ చెక్ చేసుకోవచ్చని, పుట్టుక నుండి చావు వరకు అన్ని ధృవీకరణ పత్రాలు రెవెన్యూ శాఖ నుండి జారీ చేస్తున్నామని శాఖలో చిన్న చిన్న పొరబాట్లు సహజం అని వాటినే మొత్తం అంతాశాఖకు ఆపాదించవద్దు అని రెవెన్యూ శాఖతో పని చేయించుకోండి అని అన్నారు. రెవెన్యూ శాఖలో పదవీ విరమణ చేసిన సదాశివరావును సన్మానించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ భారతి, ఏ.యస్.ఓ జోడాల వేంక టేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ సీతా రామరాజు, గ్రామ రెవెన్యూ అధి కారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, రేషన్ షాపు డీలర్స్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, పార్టీల సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు



రాజానగరం : ప్రభుత్వ రంగంలో కీలకమైన శాఖలో రెవెన్యూ ఒకటని తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. రెవెన్యూ దినోత్సవ 238వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరంలో గురువారం రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రెవెన్యూ శాఖలో పదవీ విరమణ పొందిన ఇద్దరు ఉద్యోగులకు పుష్పగుచ్ఛాలు అందించి,శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో రెవెన్యూ శాఖ పరిపాలన కొనసాగుతున్నప్పుడు మద్రాసు రాష్ట్రంలో ఈస్ట్ ఇండియా కంపెనీ డైరెక్టర్లు కోర్టు అనుమతితో 1786 లో రెవెన్యూ బోర్డు స్థాపించినట్లు చెప్పారు.అప్పటి నుండి ఇప్పటివరకు అనేక మార్పులు చోటుచేసుకున్నప్పటికి,ప్రతి ఏటా జూన్ 20 న రెవెన్యూ దినోత్సవంగా వేడుకలు జరుపుకుంటునట్లు చెప్పారు. రెవెన్యూ శాఖ ద్వారా వివిధ సంక్షేమబి వృద్ధికి, పరిపాలన మార్గదర్శిగా రెవెన్యూ వ్యవస్థ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు పి.జనార్దన్,రీసర్వే డిప్యూటీ తహసీల్దారు శాంతి రుద్ర,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ సీతారామయ్య, విఆర్వోలు సాన శ్రీను, నాగేశ్వరరావు, ,వివిధ గ్రామాలకు చెందిన విఆర్వోలు,సిబ్బంది పాల్గొన్నారు.

నూతన మంత్రులను కలిసిన యానాం ఎమ్మెల్యే

విశాలాంధ్ర - యానాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్, హెూంమంత్రి వంగలపూడి అనిత, ఇతర శాఖల మంత్రులను, అదే విధంగా తూర్పు గోదావరి జిల్లా ఎమ్మెల్యేలను గురువారం విజయవాడ (అమరావతి)లో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన వివిధ అంశాలను వారికి తెలియచేశారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానము ద్వారా యానం మీసాల వెంకన్న గుడి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రభుత్వం సహకరించాలని కోరారు. అంతే కాకుండా ప్రస్తుతం వేసవి కాలం సమయంలో యానాంలో సాగు, తాగు నీరు సమస్య తలెత్తడం పై ప్రజలు , రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం నుండి అన్నివిధాల సహకారం అందించాలని కోరారు.

చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్య దినోత్సవం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : భారతదేశ హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకుడు కరుడుగట్టిన హిందూ తీవ్ర వాది చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సింగిలి దేవి సత్తిరాజు, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుడు కూరాకుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి మదినే బాబ్జి, కొండి సత్తిబాబు, కంటస్ఫూర్తి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో గురువారం ఆర్‌డీవో ఇట్ల కిషోర్. వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో కిషోర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాలన్నారు. ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్, మే రెండు నెలలకు రెండు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 68 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆర్డీవో ఆదేశించారు. బాల్య వివాహాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో ఎంఎల్‌ఎచ్పీ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. మండలాల వారిగా అబార్షన్ అయిన మహిళల వివరాలు సేకరించాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లోనూ పీసీ, పీఎన్డీటీ చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్లను, ధరల పట్టిక, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-3365ను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చర్చించి జిల్లా స్థాయి కమిటీ అమోదమునకు పంపించడం జరిగినదని ఆర్డీవో కిషోర్ తెలిపారు. సమావేశంలో డీఐవో డా కె రత్నకుమార్, జీజీహెచ్ రేడియాలజిస్టు దాజి హరిత, పీడియాట్రిషన్ దా ఎం కీర్తి, ప్రియాటీ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధి కే సింహాద్రి, పీఠాపురం, తాళ్ళరేవు, పెద్దాపురం సీడీపివోలు హెల్త్‌ఎడుకేటర్ పి సత్యవతి, అసిస్టెంట్ ఎల్ శృతి తదితరులు పాల్గొన్నారు.

'నేను బడికి పోతా' పై అవగాహన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : నేను బడికిపోతాపై అవగాహన కార్యక్రమం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి, శరభవరం గ్రామాల్లో గల అంగన్వాడి సెంటర్‌లు నందు ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు సమావేశంలో జూన్ నెల నుండి జులై 12 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రతీ పిల్ల వాడు ఏదో ఒక ప్రభుత్వ బడిలో తప్పనిసరిగా జాయిన్ అవ్వాలని, ప్రభుత్వం పిల్లలకు అనేక ఉచితంగా పుస్తకాలు, బట్టలు, నోట్స్‌లు, మధ్యాహ్నభోజనం అందిస్తుందని కావున తల్లితంద్రులు బాధ్యత తీసుకొని పిల్లలను బడికి పంపేలా చేస్తే బడిలో ఉపాధ్యాయులు చక్కని విద్యా బుద్ధులు అందిస్తారని మండల విద్యాశాఖ అధికారి వి రాజబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ వరలక్ష్మి, సీఆర్పీ రాంజీ, బోర్డు స్కూలు హెచ్‌ఎం అల్లు వరహాలు, శ్రీను, కళ్యాణ్, అంగన్వాడి టీచర్‌లు అప్పల నరస, పార్వతి, లోవ లక్ష్మి, నాగ సత్యవతి, హేమలత, మిడ్ డే మీల్స్ నిర్వాహకులు పక్కుర్తి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూకే యూనివర్శిటీ అభివృద్ధిలో పూర్వవిద్యార్థులకు భాగస్వామ్యం

విశాలాంధ్ర - కాకినాడ : విదేశాలలో స్థిరపడిన జేఎన్‌టీయూకే కాకినాడ విశ్వ విద్యాలయం పూర్వవిద్యార్థులను యూనివర్శిటీ అభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు పూర్వవిద్యార్థుల ఆహ్వానం మేరకు ఉపకులపతి ప్రొ జీవిఆర్ ప్రసాదరాజు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ ఎంహెచ్ఎం కృష్ణప్రసాద్ , కెనడా నుండి ప్రొ జెవిఆర్ మూర్తిలతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం చేపట్టిన అమెరికా పర్యటన విజయవంతం కావడంతో పాటు అక్కడ చేపట్టిన కార్యక్రమాలను ఉపకులపతి ప్రొ జీవిఆర్ ప్రసాదరాజు వివరించారు. ఈ పర్యటన ద్వారా ముఖ్యంగా పూర్వ విద్యార్థుల సంబంధాలను మెరుగుపరచడం ద్వారా ఉన్నత విద్యనభ్యసించేందుకు అమెరికా వెళ్లే విద్యార్థులకు ఉత్తమ మార్గదర్శకం లభిస్తుందన్నారు. పరిశ్రమ ప్రాయోజిత పరిశోధనా ప్రాజెక్టల ద్వారా పరిశ్రమల సహకారాన్ని మెరుగుపర్చడంతో పాటు విద్యార్థులకు మెరుగైన ఇండస్ట్రీ ఇంట ర్న్‌షిప్స్ లభిస్తాయన్నారు. యుఎస్ విశ్వవిద్యాలయాలతో కలిసి ప్రస్తుత సాంకేతి కతకు అనుగుణంగా జాయింట్ ఎంఎస్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. యుఎస్ విశ్వవిద్యాలయాల సహకారంతో తదుపరి జాయింట్ గ్రాంట్స్ కోసం దరఖాస్తు చేసేందుకు మిస్సోరీ యూనివర్శిటీతో చర్చలు జరిపామని, గతంలో ఇదే యూనివర్శిటీతో పార్ట్‌నర్‌షిప్-2020 గ్రాంట్‌ను 2020-2022 మధ్య విజయవంతంగా అమలు చేసి అమెరికా ప్రభుత్వం నుండి ఎక్సలెన్స్ సర్టిఫికెట్ పొందామన్నారు. పూర్వవిద్యార్థుల ఆహ్వానం మేరకు శాన్‌ఫ్రాన్సిస్కో, డల్లాస్, వాషింగ్టన్ డిసిలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశాలలో పాల్గొన్నట్లు ఉపకులపతి వివరించారు. అమెరికాలోని మిస్సోరీ యూనివర్శిటీ, చికాగో స్టేట్ యూనివర్శిటీ, టెక్సాస్‌లోని ఏ&ఎం యూనివర్శిటీలతో సహకార కార్యక్రమాలు, స్టూడెంట్-ఫ్యాకల్టీ ఎక్చేంజ్ ప్రోగ్రామ్, అంతర్జాతీయ గ్రాంట్ల మం జూరు కోసం వివిధ యూనివర్శిటీల అధికారులతో సమావేశమై విద్య , పరిశో ధనలలో సహకారం కోసం చర్చలు జరిపామన్నారు. యూనివర్శిటీ ఆఫ్ మిస్సో రీలో డా కాల్యమ్ ప్రసాద్ బృందంతోను, నెట్‌వర్క్ ఆఫ్ నెట్‌వర్క్స్ గ్రాంట్ కోసం దరఖాస్తు చేసేందుకు మిస్సోరీ యూనివర్శిటీలోని కెమిస్ట్రీ గ్రాడ్యుయేట్ రిక్రూటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డా సబిన్ హండాతో సమావేశమయ్యామన్నారు. ప్లాటినం జూబ్లీ అలూమ్ని సెంటర్ నిర్మాణానికి పూర్వ విద్యార్థుల నుండి విరాళాలు సేకరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సీతా ముత్యాల భాస్కరరావును కృతజ్ఞతలు తెలియజేశామన్నారు.